# సాక్షి
శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు

ఆదివారం । 13 । ఏప్రిల్ । 2025




## సోమశిలలో 52.563 టీఎంసీలు

సోమశిల: జలాశయంలో శనివారం 52.563 టీఎంసీల నీరు నిల్వ ఉంది. వివిధ కాలువలకు 180 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.



## బంగారం ధరలు

| | |
|---|---|
| 24 క్యారెట్లు (10 గ్రాములు) | రూ.97,140 |
| 22 క్యారెట్ల ఆర్నమెంట్ (గ్రాము) | రూ.8,770 |
| మూడు శాతం జీఎస్టీతో | రూ.9,033 |
| నవర (8 గ్రాములు) | రూ.72,264 |

## వాతావరణం

గరిష్టం/కనిష్టం 41.0 /28.2

జిల్లాలో వాతావరణం ఆదివారం పొడిగా ఉంటుందని ఆ శాఖ అధికారులు తెలిపారు. గాలిలో తేమ శనివారం 51 శాతంగా నమోదైంది.

## న్యూస్‌రీల్

### వైఎస్సార్‌సీపీ పీఏసీలో అనిల్, ప్రసన్నలకు చోటు





నెల్లూరు (స్టోన్‌హౌస్‌పేట): వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు పూర్తిగా వ్యవస్థీకరించిన పార్టీ పొలిటికల్ అడ్వైజరీ కమిటీలో జిల్లాకు చెందిన ఇద్దరు నేతలకు చోటు లభించింది. వైఎస్సార్‌సీపీ నేతలు మాజీ మంత్రి పోలుబోయిన అనిల్‌కుమార్, కోవూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డిలను పీఏసీలో నియమిస్తూ కేంద్ర కార్యాలయం శనివారం ఆదేశాలు జారీ చేసింది.

### మద్యానికి బానిసలవ్వొద్దు

• డీపీఈఓ శ్రీనివాసులునాయుడు



మాట్లాడుతున్న ఎక్సైజ్ అధికారి

నెల్లూరు(క్రైమ్): మద్యానికి బానిసలై జీవితాలను నాశనం చేసుకోవద్దని జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి (డీపీఈఓ) ఎ.శ్రీనివాసులనాయుడు ప్రజలకు సూచించారు. శనివారం నగరంలోని కొండాయపాళెం గేటు వద్ద భవన కార్మికులకు ఎక్సైజ్ అధికారులు మద్యానికి బానిలవడం వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాసులనాయుడు మాట్లాడుతూ మద్యానికి బానిసలైన వారు ఎవ్వరైనా ఉంటే తమకు తెలియజేయాలని, వారిని డీ అడిక్షన్ కేంద్రాల్లో చేర్పిస్తామని సూచించారు. అనంతరం కొండాయపాలెం గేటు నుంచి బొల్లినేని ఆస్పత్రి వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఫోర్స్‌మెంట్, కోవూరు, ఇందుకూరుపేట సీఐలు వై.వెంకటేశ్వర్లు, పి.అనిత, ఐ.శీనుబాబు, ఎస్‌ఐలు ఎస్.ప్రభాకర్‌రావు, డి.శ్రీధర్, జీకేవీఎస్ మురళీకృష్ణ, సీహెచ్ పూర్ణకుమార్, కె.హరిబాబు, భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

### రాత్రివేళల్లో భీకర అరుపులు



గ్రామస్తులతో మాట్లాడుతున్న అధికారులు

దుత్తలూరు: గ్రామ సమీపాన గల అటవీ ప్రాంతం నుంచి అర్ధరాత్రి తరువాత భీకర అరుపులు వస్తున్నాయి. దాంతో బయటకు రావాలంటే భయమేస్తోందని కొత్తపేట గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల గ్రామ సమీపంలో వాగు వద్ద చిరుతపులి సంచరించడాన్ని గ్రామస్తుడు గుర్తించిన విషయం విదితమే. శనివారం డీఆర్వో మురళి, ఎఫ్‌బీఓ ప్రసాద్ సిబ్బందితో గ్రామానికి చేరుకుని ప్రజలతో మాట్లాడారు. ఈ సందర్భంగా గ్రామస్తులు రాత్రి సమయంలో భీకర అరుపులు వినిపిస్తున్నాయని, ఆ అరుపులతో కుక్కలు సైతం మొరుగుతున్నాయని అధికారులకు తెలిపారు. దీంతో అధికారులు వాగు ప్రాంతంలో గాలింపు చర్యలు చేపట్టారు. అక్కడ అడవిపందులు సంచరించినట్లు ఆనవాళ్లు గుర్తించారు. ప్రజలు అధైర్యపడవద్దని సూచించారు.

### మాలకొండ మాల్యాద్రికి రూ.14.07 లక్షల ఆదాయం

వలేటివారిపాలెం: మాలకొండ మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామికి శనివారం ఒక్క రోజు ఆదాయం రూ.14.07 లక్షలు వచ్చినట్లు ఉప కమిషనర్ కేవీ సాగర్‌బాబు తెలిపారు. అష్టోత్తరం ద్వారా రూ.8,650, కుంకుమార్చన రూ.21,240, వివాహాలు రూ.14,000, తలనీలాలు రూ.42,925, వాహన పూజలు రూ.3,440, ప్రత్యేక దర్శనం రూ.3,31,800, రూము అద్దెలు రూ.33,410, కవర్లు రూ.8,400, లడ్డూ ప్రసాదాలు 2,47,080, అన్నదానం రూ.2,80,658, విరాళాలు రూ.4,15,000, స్థల పురాణం ద్వారా రూ.1,000 ఆదాయం వచ్చినట్లు వివరించారు.

### పరీక్ష ఫెయిలై విద్యార్థి బలవన్మరణం

నెల్లూరు సిటీ: నెల్లూరు రూరల్‌లోని ఓ కుటుంబం చింతారెడ్డిపాళెంలో నివాసం ఉంటోంది. వారి కుమారుడు రామలింగాపురంలోని ఓ ప్రైవేటు కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీ చదువుతున్నాడు. శనివారం ఇంటర్ పరీక్ష ఫలితాలు వెలువడ్డాయి. ఆ విద్యార్థి ఓ సబ్జెక్ట్‌లో ఫెయిల్ అయ్యాడు. దీంతో మనస్తాపం చెంది ఇంట్లో ఫ్యాన్‌కు ఉరివేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు గమనించి ఆస్పత్రికి తీసుకెళ్లగా అప్పటికే మృతి చెందాడని వైద్యులు తెలిపారు.

# రేషన్ బియ్యంతో మాఫియా బిజినెస్

• కావలిలో ఐదు రైస్‌మిల్లుల సిండికేట్
• రేషన్ బియ్యం కొనుగోలు చేసి రీపాలిష్
• ఇక్కడి నుంచి చెన్నైకి, అక్కడి నుంచి విదేశాలకు..
• తనిఖీలకు వచ్చిన విజిలెన్స్ అధికారులపై ఎమ్మెల్యే ఆగ్రహం




విజిలెన్స్ అధికారులు

ఇటీవల కావలిలోని మద్దూరుపాడు వద్ద పౌరసరఫరాల శాఖ గోడౌన్‌లో దాదాపు 900 బియ్యం బస్తాలు మాయమైన విషయం తెలిసిందే. స్థానిక డిప్యూటీ తహసీల్దార్ పోలీసులకు ఈ విషయమై ఫిర్యాదు కూడా చేశారు. ఆ శాఖలో అంతర్గతంగా బియ్యం మాయంపై విచారణ జరుగుతోంది. గోడౌన్ నుంచి నేరుగా బియ్యం మాఫియాకి చేరినట్లు విచారణలో వెల్లడైనట్లు తెలుస్తోంది.

సాక్షి ప్రతినిధి, నెల్లూరు: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కావలి పట్టణం రేషన్ బియ్యం అక్రమ రవాణాకు అడ్డాగా మారింది. స్థానిక ఎమ్మెల్యే అండదండలతో ఐదుగురు రైస్‌మిల్లర్లు సిండికేట్‌గా మారి రేషన్ బియ్యం మాఫియాను నడిపిస్తున్నారు. స్టాక్ పాయింట్‌లు, రేషన్ దుకాణాల నుంచి సేకరిస్తున్న పేదల బియ్యాన్ని ఈ ఐదుగురికి చెందిన రైస్‌మిల్లులో పాలిష్, రీప్యాక్ చేసి దర్జాగా లారీల్లో చెన్నైకి, కృష్ణపట్నం పోర్టుకు తరలించి అక్కడి నుంచి విదేశాలకు ఎగుమతి చేస్తున్నారు. ఈ క్రమంలో ఇటీవల దగదర్తి మండం అల్లూరురోడ్డు సమీపంలో రెండుసార్లు రేషన్‌బియ్యం లారీలను పోలీసులు అదుపులోకి తీసుకున్నా, రాజకీయ ఒత్తిళ్లతో ఏమీ చేయలేక వదిలేశారు.

### ఆ ఐదు మిల్లులే కీలకం

ప్రధానంగా జలదంకి, మద్దూరుపాడు, రుద్రకోట, పాతూరు, కొత్తసత్రంలోని రైస్‌మిల్లులు సిండికేట్‌గా ఏర్పడి రేషన్‌ బియ్యం మాఫియాగా అవతారం ఎత్తాయి. నెల్లూరు, ప్రకాశం, పల్నాడు, బాపట్ల, గుంటూరు జిల్లాల స్టాక్ పాయింట్లు, రేషన్ షాపుల నుంచి సేకరిస్తున్న బియ్యాన్ని ఈ మిల్లులో రీప్యాక్ చేసి నేరుగా చెన్నైకి తరలిస్తున్నారు. వీళ్లు కాకుండా ఇంకెవరైనా రైస్ మిల్లర్లు రేషన్‌బియ్యం కొంటున్నట్లు తెలిస్తే వారిపైన బెదిరింపులు, లేదా అధికారుల సహకారంతో దాడులకు పాల్పడుతున్నారు. కావలిలో ఓ షాడో ఎమ్మెల్యే అండదండలతో వీళ్లు రెచ్చిపోతున్నారు.

### ప్రతి నెలా 12వేల బస్తాలు రీపాలిష్

కావలి ప్రాంతంలో ఆ ఐదు రైస్ మిల్లుల్లో నెలవారీగా 12వేల బస్తాలు రీపాలిష్ చేసి చెన్నైకి తరలిస్తున్నట్లుగా తెలుస్తోంది. పాలిష్ పట్టిన బియ్యాన్ని బ్రాండెడ్ బ్యాగుల్లోకి మార్చి చెన్నై మార్కెట్లో దాదాపు కేజీ రూ.40 వంతున విక్రయిస్తున్నట్లు తెలుస్తోంది. నెలవారీగా దాదాపు రూ.15 కోట్లకు పైగా బిజినెస్ చేస్తున్నారు. ఈ దందాలో అధికారులు వాటాలు తీసుకుంటూ తమ వంతు సహకారం అందిస్తున్నారు.

### బిక్కమొహం వేసిన విజిలెన్స్ అధికారులు

కావలి రైస్ మిల్లులు రేషన్ బియ్యం రీపాలిష్ చేస్తున్న విషయంపై జిల్లా జాయింట్ కలెక్టర్‌కు ఫిర్యాదులు వెళ్లాయి. ఆయన విజిలెన్స్ అధికారులకు తనిఖీలు చేయమని ఆదేశాలు ఇచ్చారు. విజిలెన్స్ అధికారులు తనిఖీల కోసం కావలికి వెళ్లగా లోకల్ ఎమ్మెల్యే కన్నెర్ర చేసినట్లు తెలిసింది. ఆయన ఆగ్రహాన్ని చవిచూసిన అధికారులు బిక్కమొహం వేసుకుని వెనుదిరిగినట్లు తెలిసింది.

### పేదల బియ్యంతో కోట్లు దోపిడీ

కావలిలో రైస్‌మిల్లుల సిండికేట్ రేషన్ బియ్యం దందాకు పాల్పడుతోంది. వేలాది టన్నులను రీసైక్లింగ్ చేసి చెన్నైకి తరలించి సొమ్ము చేసుకుంటోంది. పేదల బియ్యాన్ని బొక్కేస్తున్న మాఫియాకు రాజకీయ అండదండలు ఉండడం సిగ్గుచేటు. ఈ విషయం అధికారులకు తెలిసినా పట్టించుకోకపోవడం దారుణం.

– ఆర్.ప్రతాప్‌కుమార్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే, కావలి

# రొయ్యల ప్రాసెస్ కంపెనీలో గ్యాస్ లీక్

నెల్లూరు ఆస్పత్రిలో బాధితులకు చికిత్స



అనంతపురంలో గ్రామంలోని రొయ్యల ప్రాసెస్ కంపెనీ

• పదిమంది కార్మికులకు అస్వస్థత
• ఒకరి పరిస్థితి ఆందోళనకరం

తోటపల్లిగూడూరు: తోటపల్లిగూడూరు మండలం అనంతపురం గ్రామం వాటర్ బేస్ కంపెనీలో శనివారం అమ్మోనియా గ్యాస్ లీకై పదిమంది కార్మికులు అస్వస్థతకు గురయ్యారు. వారిలో ఒకరి పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంతో హుటాహుటిన నెల్లూరులోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. స్థానికులు, కంపెనీ యాజమాన్యం కథనం మేరకు వివరాలు.. వాటర్ బేస్ కంపెనీలో రొయ్యల ప్రాసెస్ నిర్వహిస్తుంటారు. షిఫ్ట్‌కు సుమారు 2 వేల మంది వరకు ఇక్కడ పనిచేస్తున్నట్టు సమాచారం. అయితే కంపెనీ మిషన్ రూమ్‌లో అమ్మోనియా గ్యాస్ లీకై అక్కడే ఉన్న పదిమంది తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. వారిలో ఇతర రాష్ట్రాలకు చెందిన ఏడుగురు మహిళలు, ముగ్గురు పురుషులు ఉన్నారు. ఆపరేటర్ ఎం.సురేష్ లీకేజీని ఆపే ప్రయత్నంలో తీవ్రంగా గాయపడ్డారు. కంపెనీ యాజమాన్యం అస్వస్థతకు గురైన వారితో పాటు సురేష్‌ను నెల్లూరులోని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

### గ్రామస్తుల భయాందోళన

కంపెనీలో అమ్మోనియా గ్యాస్ లీకవడంతో గ్రామస్తులు భయాందోళనలకు గురయ్యారు. అప్రమత్తమైన వారు మాస్కులు ధరించారు. రొయ్యలను ప్రాసెస్ చేసే క్రమంలో కంపెనీ అమ్మోనియం గ్యాస్‌ను ఉపయోగిస్తుంది. అయితే ఎక్కడో పొరపాటు జరిగి గ్యాస్ లీకైనట్టు స్థానికులు వెల్లడిస్తున్నారు. వెంటనే సైరన్ మోగించడంతో మిగతా కార్మికులు బయటకు పరుగులు తీసి ప్రమాదం నుంచి బయటపడ్డారు. ఆపరేటర్ సురేష్ పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్టు తెలిసింది.

**కంపెనీ ప్రతినిధులు ప్రకటన చేస్తూ..**

అయితే కంపెనీకి చెందిన సీఈఓ రమాకాంత్ ఆకుల, ఎండీ వరుణ్ థాపర్ ప్రమాదంపై ప్రకటన విడుదల చేశారు. ఆపరేటర్ వావిళ్లపాటి సురేష్‌పై కంప్రెషర్ ఆయిల్ పడడం వల్ల బొబ్బలు అయినట్టు ప్రకటించారు. అదే క్రమంలో లీకేజీ వల్ల ఎమర్జెన్సీ అలారం మోగిందని ఒకే సమయంలో కార్మికుల బయటకు వచ్చే క్రమంలో తోపులాట వల్ల అసోంకు చెందిన మీనా(25), ఒడిశాకు చెందిన బాషా(24) కళ్లు తిరిగి పడ్డట్టు వెల్లడించారు. సమాచారం తెలుసుకున్న నెల్లూరు ఆర్డీఓ అనూష వివరాలు సేకరించారు. గ్యాస్ లీకేజీ వల్ల ఎవరికీ ఎలాంటి ప్రాణనష్టం లేదని తెలిపారు. సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి వాటర్ బేస్ కంపెనీలో అమ్మోనియా గ్యాస్ లీకేజీపై ఆరా తీశారు.

## సంగంలో వైభవంగా సంగమేశ్వరుడి రథోత్సవం



సంగం: సంగంలోని శ్రీ కామాక్షిదేవి సమేత సంగమేశ్వరస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాల సందర్భంగా సంగమేశ్వరస్వామి రథోత్సవం శనివారం వైభవంగా నిర్వహించారు. ముందుగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి, అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలను పరిమళ పుష్పాలతో అలంకరించి రథం మీద కొలువు తీర్చారు. అనంతరం గ్రామ పురవీధుల్లో భక్తుల హరహర మహాదేవ నామస్మరణ మధ్య రథోత్సవం వైభవంగా సాగింది. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి, అమ్మవారిని దర్శించుకున్నారు. అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఆత్మకూరు సీఐ గంగాధర్, సంగం, ఏఎస్‌పేట, చేజర్ల ఎస్సైలు దగ్గరుండి పర్యవేక్షించారు. రథోత్సవానికి కోటు దయాకర్‌రెడ్డి, కోటు కరుణాకర్‌రెడ్డి కుటుంబసభ్యులు ఉభయకర్తలుగా వ్యవహరించారు.

# ఇంటర్‌లో మెరుగైన ఫలితాలు

• ఫస్ట్ ఇయర్‌లో 8 నుంచి 7వ స్థానానికి
• సెకండ్ ఇయర్‌లో 6 నుంచి 5వ స్థానానికి
• విద్యార్థుల ఉత్తీర్ణత శాతమూ పెరిగింది

ఇంటర్ ప్రథమ సంవత్సర ఫలితాలు గత 4 ఏళ్లుగా (రాష్ట్రంలో)

| సంవత్సరం | విద్యార్థులు | ఉత్తీర్ణులు | శాతం | స్థానం |
|---|---|---|---|---|
| 2021-22 | 25,374 | 14,791 | 58 | 4 |
| 2022-23 | 25,535 | 17,042 | 67 | 4 |
| 2023-24 | 24,620 | 17,100 | 69 | 8 |
| 2024-25 | 26,272 | 19,282 | 73 | 7 |

ఇంటర్ ద్వితీయ సంవత్సర ఫలితాలు గత 4 ఏళ్లుగా

| సంవత్సరం | విద్యార్థులు | ఉత్తీర్ణులు | శాతం | స్థానం |
|---|---|---|---|---|
| 2021-22 | 25,576 | 17,190 | 67 | 3 |
| 2022-23 | 22,789 | 17,438 | 77 | 4 |
| 2023-24 | 21,293 | 17,292 | 81 | 6 |
| 2024-25 | 22,720 | 19,848 | 87 | 5 |

నెల్లూరు (టౌన్): ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాలకు సంబంధించి పబ్లిక్ పరీక్షల ఫలితాలు విడుదలయ్యాయి. శనివారం విడుదలైన ఫలితాల్లో జిల్లా నుంచి అధిక సంఖ్యలో విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఇంటర్ ప్రథమ సంవత్సరంలో రాష్ట్రంలో జిల్లా 8వ స్థానం, ద్వితీయ సంవత్సర ఫలితాల్లో 5వ స్థానం సాధించింది. గత ఏడాది ఫస్ట్ ఇంటర్‌లో 69శాతం ఉత్తీర్ణత సాధించగా ఈ ఏడాది 73 శాతం, సెకండ్ ఇంటర్‌లో గత ఏడాది 81 శాతం ఉత్తీర్ణత సాధించగా ఈ ఏడాది 87 శాతం ఉత్తీర్ణత సాధించారు.

**ప్రథమ, ద్వితీయ ఫలితాలు ఒకేసారి**

ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాలను ఈసారి ఒకేసారి విడుదల చేశారు. ప్రథమ సంవత్సర పబ్లిక్ పరీక్షలకు 26,272 మంది హాజరుకాగా 19,282 మంది ఉత్తీర్ణులయ్యారు. మొత్తం 73 శాతం ఉత్తీర్ణతతో రాష్ట్రంలో 7వ స్థానంలో జిల్లా నిలిచింది. ద్వితీయ సంవత్సరానికి సంబంధించి 22,720 మంది విద్యార్థులు హాజరుకాగా 19,848 మంది ఉత్తీర్ణత సాధించారు. మొత్తం 87 శాతం ఉత్తీర్ణతతో రాష్ట్రంలో 5వ స్థానంలో జిల్లా నిలిచింది.

**20లోపు రీకౌంటింగ్, రీవెరిఫికేషన్‌కు దరఖాస్తులు**

ఇంటర్ ఫలితాలపై మార్కులను రీకౌంటింగ్, రీవెరిఫికేషన్ కోసం ఈనెల 13వ తేదీ నుంచి 20వ తేదీలోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. రీకౌంటింగ్‌కు రూ.260, రీవెరిఫికేషన్‌కు రూ.1300 ఆన్‌లైన్‌లో చెల్లించాల్సి ఉంది.

### మంచి ఐఐటీలో సీటు సాధిస్తా



నగరంలోని వేదాయపాళెంలో నివాసం ఉంటున్న సాయిగణేష్ ఇంటర్ ద్వితీయ సంవత్సర ఫలితాల్లో 1000కి 982 మార్కులు సాధించాడు. తండ్రి మణికంఠ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. తల్లి గృహిణి. పదవ తరగతిలో 600కు 586 మార్కులు సాధించాడు. జేఈఈ మెయిన్ ఫలితాల్లోను 98 పర్సంటైల్ సాధించాడు. జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్షలో ఉత్తమ పర్సంటైల్ సాధించి మంచి ఐఐటీలో చదవాలన్నదే లక్ష్యమని ఆ విద్యార్థి తెలిపారు. – సాయిగణేష్

**వచ్చేనెల 12 నుంచి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు**

ఇంటర్ ఫలితాల్లో ఊహించని విధంగా మార్కులు పొందని, ఫెయిల్ అయిన విద్యార్థులకు వచ్చేనెల 12వ తేదీ నుంచి 20వ తేదీ వరకు అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలను నిర్వహించనున్నారు. అడ్వాన్స్‌డ్ సప్లి మెంటరీ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ఈనెల 22వ తేదీలోపు సంబంధిత కళాశాలల్లో ఫీజు చెల్లించాల్సి ఉంటుంది.

### సివిల్స్‌లో విజయమే లక్ష్యం



మాది కావలి రూరల్ మండలం గౌరవరం గ్రామం. మా అమ్మ లక్ష్మీ ప్రసన్న నిత్యం నా చదువుపై దృష్టి పెట్టి అన్ని రకాలుగా అండగా ఉంది. అందుకే సీనియర్ ఇంటర్ ఫలితాల్లో 1000కి 990 మార్కులు సాధించాను. ఇంజనీరింగ్ చదవి అనంతరం సివిల్స్‌లో విజేతగా నిలిచి మంచి పోస్టు సాధిస్తా. – వినుకొండ శ్రీపూజిత

### లక్ష్మీహరితకు సరస్వతీ కటాక్షం



కావలి పట్టణంలోని శ్రీ వశిష్ట జూనియర్ కళాశాల విద్యార్థిని కె.లక్ష్మీహరిత ఇంటర్ సెకండియర్ ఎంపీసీ విభాగంలో అనూహ్యమైన ఫలితాలు సాధించారు. ఆమె 1000కు 991 మార్కులు సాధించారు. కుటుంబ సభ్యుల ప్రోత్సాహం, అధ్యాపకుల మార్గదర్శకంతో కష్టపడి మంచి మార్కులు సాధించగలగానని తెలిపారు.

# మోకాళ్లనొప్పి నయం చేస్తామని రూ.4.20 లక్షలు కాజేశారు

నెల్లూరు(క్రైమ్): ఆయుర్వేద మూలికలతో మోకాళ్ల నొప్పి మాయం చేస్తామని గుర్తుతెలియని ఇద్దరు వ్యక్తులు వృద్ధ దంపతులను నమ్మించి రూ.4.20 లక్షలు కాజేసిన ఘటన శనివారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. చిల్డ్రన్స్‌పార్కు సమీపంలో నివాసం ఉంటున్న వృద్ధ దంపతులు గత కొంత కాలంగా మోకాళ్లనొప్పితో బాధపడుతూ సమీపంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స చేయించుకుంటున్నారు. ఈ విషయాన్ని గమనించిన ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు వారిని కలిసి మోకాళ్లనొప్పికి ప్రయోగరాజ్‌లో సాధువులు ఇచ్చిన చూర్ణంతో మందు తయారు చేస్తామని, దానిని వాడితే నొప్పులు పూర్తిగా తగ్గిపోతాయని నమ్మించి వృద్ధుల వద్ద 4.20 లక్షలు తీసుకున్నారు. అనంతరం ఓ చూర్ణాన్ని తీసుకువచ్చి ఇంట్లోనే మందు తయారుచేసి దానికి గుడ్డకట్టేశారు. వారం రోజుల తర్వాత ఊడదీసి మందును వాడుకోవాలని సూచించి వెళ్లిపోయారు. వారు చెప్పిన విధంగా దంపతులు వారంరోజుల తర్వాత ఆ మందును వాడారు. అయినా ఎలాంటి ఉపశమనం కాలేదు. దీంతో మోసపోయామని గ్రహించిన బాధితులు బాలాజీనగర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు.

## క్లుప్తంగా

### గాయపడిన వ్యక్తి మృతి

వరికుంటపాడు: మండలంలోని తోటలచెరువుపల్లి సమీపంలో శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఏ వెంకటరమణయ్య చికిత్స నిమిత్తం వైద్యశాలకు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందారు. మండలంలోని పెద్దిరెడ్డిపల్లె గ్రామానికి చెందిన అడుసుమల్లి వెంకటరమణయ్య, రసూల్ బైక్‌పై గండిపాళెం నుంచి స్వగ్రామానికి వెళ్తున్నారు. తోటలచెరువుపల్లె గ్రామానికి చెందిన రమేష్, ప్రసాద్ బుల్లెట్‌పై గండిపాళెం వైపు వెళ్తున్నారు. రెండు వాహనాలు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ఘటనలో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు 108 వాహనంలో చికిత్స నిమిత్తం ఉదయగిరి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం నెల్లూరుకు తరలిస్తుండగా మార్గమధ్యంలో అడుసుమల్లి వెంకటరమణయ్య (65) మృతిచెందారు. మృతుడికి భార్య, పిల్లలు ఉన్నారు. ఎస్సై రఘునాథ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

### నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్ ధరలు

| | |
|---|---|
| బ్రాయిలర్ (లైవ్) | : 117 |
| లేయర్ (లైవ్) | : 100 |
| బ్రాయిలర్ చికెన్ | : 210 |
| బ్రాయిలర్ స్కిన్‌లెస్ | : 232 |
| లేయర్ చికెన్ | : 170 |



### నిమ్మ ధరలు

| | |
|---|---|
| పెద్దవి | : రూ.85 |
| సన్నవి | : రూ.60 |
| పండ్లు | : రూ.40 |



# కుటుంబానికి గ్రామ బహిష్కరణ



పిల్లల పేరుతో ఆస్తి రాసిచ్చిన పత్రాలు చూపించి మాట్లాడుతున్న కాపులు

- సుగుణ మృతికి కారకులపై గ్రామ కాపులు చర్యలు
- క్రికెట్ బెట్టింగ్‌లే సుగుణ మృతికి కారణం
- తల్లిని కోల్పోయిన పిల్లలకు గ్రామస్తుల అండ

విడవలూరు: వరకట్న వేధింపుల నేపథ్యంలో సుగుణ ఆత్మహత్యకు కారకులైన కుటుంబానికి గ్రామ బహిష్కరణ విధిస్తూ మండలంలోని ఊటుకూరు పెద్దపాళెం మత్స్యకార కాపులు చర్యలు తీసుకున్నారు. సుగుణ ఆత్మహత్య విషయాన్ని గ్రామ కాపులు తీవ్రంగా పరిగణించారు. ఆత్మహత్య చేసుకున్న సుగుణ పిల్లలకు గ్రామస్తులు అండగా నిలవాలని నిర్ణయం తీసుకున్నారు. కల్లాపి రంగు పొడిని నీటిలో కలిపి తాగి వివాహిత సుగుణ గురువారం ఆత్మహత్యకు పాల్పడిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై గ్రామ సర్పంచ్ మేకల పోలయ్య, పెద్దకాపు కొండూరు చిరంజీవి, నడింకాపు అక్కయ్యగారి నరసింహం, చిన్నకాపు శ్రీహరికోట నాగభూషణం శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తమ గ్రామంలో ఒక ఆడ బిడ్డ ప్రాణాలు కోల్పోయేంతలా హింసించిన బుచ్చింగారి హరికృష్ణ, నాగూరు, నరసమ్మలను గ్రామం నుంచి బహిష్కరిస్తున్నట్లు వెల్లడించారు. తల్లిని కోల్పోయిన ఇద్దరు చిన్నారులకు వాళ్ల నాన్న, తాతల పేరు మీద ఉన్న ఇల్లు, పొలం ఇతర ఆస్తులను బాండ్ రూపంలో అందించడం జరుగుతుందని తెలియజేశారు. గ్రామంలో వాట్సాప్ గ్రూపు ఏర్పాటు చేసుకుని క్రికెట్ బెట్టింగ్‌లు నిర్వహిస్తున్నారని మా దృష్టికి వచ్చింది. ఈ క్రమంలోనే సుగుణ భర్త హరికష్ణ, మామ నాగూరు ఈ బెట్టింగ్‌ల్లో సుమారు రూ.20 లక్షల వరకు పోగొట్టుకున్నారని, ఆ డబ్బు కోసమే సుగుణను అదనపు కట్నం తీసుకురావాలని వేధించడంతో మనస్తాపానికి గురై ఆత్మహత్య చేసుకోవడం విచారకమన్నారు. గ్రామంలో ఎవరైనా క్రికెట్ బెట్టింగ్‌లు ఆడుతున్నట్లు మా దృష్టికి వస్తే వారిపై కూడా కఠినంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామంలో దండోరా నిర్వహించి ఇకపై క్రికెట్ బెట్టింగ్‌లు జరగకుండా తమ వంతు కృషి చేస్తామని తెలియజేశారు. పోలీసులు కూడా ఈ క్రికెట్ బెట్టింగ్‌లపై నిఘా ఉంచి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్య క్రమంలో గ్రామంలోని కాపులతోపాటు, మత్స్య కార నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కాంట్రాక్టర్ నిర్లక్ష్యం చిన్నారికి తీవ్రగాయాలు



చికిత్స పొందుతున్న హవిలా

అల్లూరు: విద్యుత్ శాఖ కాంట్రాక్టర్ నిర్లక్ష్యానికి ఓ బాలిక తీవ్రగాయాలు పాలైన ఘటన ఉద్దీపగుంట కొత్తకాలనీలో చోటు చేసుకుంది. ఆలస్యంగా వెలుగుచూసిన ఈ ఘటనకు సంబంధించి చిన్నారి కుటుంబ సభ్యులు తెలిపిన సమాచారం మేరకు.. కోనేటి హరికృష్ణ, హనీతల కుమార్తె హవిలా 3వ తరగతి చదువుతోంది. ఇటీవల కొత్త విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేసేందుకు కాంట్రాక్టర్ రోడ్డుపైనే నిర్లక్ష్యంగా వదిలి వెళ్లారు. గురువారం స్తంభాల వద్ద పిల్లలు ఆడుకుంటున్నారు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు హవిలా స్తంభాల మధ్యలో పడిపోయి కాళ్లు ఇరుక్కుపోయాయి. ఒక కాలు విరిగి పోగా మరొక కాలు నరాలు తెగిపోయాయి. నెల్లూరులోని ఒక ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స చేయిస్తున్నారు. ఇప్పటికే దాదాపు రూ.లక్షకు పైగా ఖర్చయింది. కూలీ చేసుకుంటే కానీ పూట గడవని ఆ కుటుంబానికి చిన్నారి వైద్యం భారంగా మారింది. ప్రమాదం జరిగి మూడు రోజులు అవుతున్నా వారిని ఎవరూ పట్టించుకోలేదు.

# సైబర్ నేరగాళ్ల వలలో నారాయణ చార్టర్డ్ అకౌంటెంట్

- మంత్రి నారాయణ సంస్థ అకౌంటెంట్‌కు అల్లుడు పునీత్ పేరుతో వాట్సాప్ కాల్
- అర్జెంట్‌గా రూ.1.96 కోట్లు బ్యాంక్‌కు ట్రాన్స్‌ఫర్ చేయాలని ఆదేశాలు
- ఫోన్ కాల్ మాట్లాడుతూనే నగదు బదిలీ
- నెల్లూరు రూరల్ పోలీసులకు ఫిర్యాదుతో కేసు నమోదు

నెల్లూరు సిటీ: సైబర్ నేరగాళ్ల వలలో సామాన్యులే కాకుండా పెద్ద సంస్థల్లోని ఉద్యోగులు సైతం పడుతున్నారు. నారాయణ సంస్థ చార్టర్డ్ అకౌంటెంట్ ఏకంగా రూ.1.96 కోట్లు నగదును సైబర్ నేరగాళ్ల అకౌంట్‌కు ట్రాన్స్‌ఫర్ చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసుల సమాచారం మేరకు.. మంత్రి నారాయణ అల్లుడైన నారాయణ మెడికల్ కళాశాల డైరెక్టర్ పునీత్ కోతప్ప పేరుతో ఈ నెల 7న వాట్సాప్ కాల్ ద్వారా నారాయణ మెడికల్ కళాశాల, హాస్పిటల్ చార్టర్డ్ అకౌంటెంట్ సురేష్‌కుమార్‌కు మెసేజ్ వచ్చింది. పునీత్ డీపీతో కూడిన 9866415037 వాట్సాప్ నంబర్‌తో తాను పునీత్‌ని అని, తాను కొత్తగా ప్రాజెక్ట్ ప్రారంభిస్తున్నట్లు, అర్జెంట్‌గా రూ.1.96 కోట్లు అడ్వాన్స్ చెల్లించాలని చెప్పాడు. బహదూర్ స్పోర్ట్స్ ఫిట్‌నెస్ పేరుతో ఉన్న బ్యాంకు ఖాతా నంబర్ 385305000790ను సురేష్‌కుమార్‌కు వాట్సాప్ చేశారు. ఈ క్రమంలో సురేష్‌కుమార్ వాట్సాప్ నంబర్‌కు ఫోన్ చేయగా కట్ చేశారు. తాను మీటింగ్‌లో ఉన్నానని, అర్జెంట్‌గా నగదు పంపాలని మెసేజ్ పెట్టాడు. దీంతో సురేష్‌కుమార్ రూ.1.96 కోట్లు అకౌంట్‌కు ట్రాన్స్‌ఫర్ చేశారు. తర్వాత ఫోన్‌కి కానీ, మెసేజ్‌కి కానీ స్పందించకపోవడంతో సురేష్‌కుమార్‌కు అనుమానం వచ్చింది. 9వ తేదీన డైరెక్టర్ పునీత్‌కు జరిగిన విషయం చెప్పగా మోసపోయినట్లు నిర్ధారణకు వచ్చారు. ఈ మేరకు నెల్లూరురూరల్ పోలీసులకు ఫిర్యాదు చేయగా శనివారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. నారాయణ సంస్థలో జరిగిన ఈ ఘటన కావడంతో బయటకు తెలియకుండా పోలీసులు రహస్యంగా ఉంచారు.

## జనరల్ నోటీసు

నా క్లయింట్ అయిన **M/s. South India Krishna Oil and Fats Private Limited,** ఆనువారు యిచ్చిన సంజాయిషీ మేరకు బందుమూలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా:- నా క్లయింట్ ఈ దిగువ కనబరిచిన "ఏ" మరియు "బి" షెడ్యూలు దాఖలా ఆస్తులను, SPSR నెల్లూరు జిల్లా, ముత్తుకూరు మండలం, ఈపూరు పోస్టు, పడమటి నాగులదొరువు గ్రామ కాపురస్తులు అయిన **దువ్వూరు వెంకటరెడ్డి కుమారుడు దువ్వూరు రంగారెడ్డి** మరియు సదరు **రంగారెడ్డి** గారి భార్య అయిన **దువ్వూరు జయమ్మ** గార్లు మరియు అలానే ఈ దిగువ కనబరిచిన "సి" మరియు "డి" షెడ్యూల్ దాఖలా ఆస్తులను, SPSR నెల్లూరు జిల్లా, ముత్తుకూరు మండలం, దొరువుల పాలెం గ్రామ కాపురస్తులు అయిన శ్రీ **ఈపూరు వెంకట సుబ్బారెడ్డి** గారి కుమారుడు **ఈపూరు పద్మనాభరెడ్డి** మరియు సదరు **పద్మనాభరెడ్డి** గారి కుమారుడు **ఈపూరు భవిష్** గార్ల వద్ద నుండి కొనుగోలు చేయుటకు నిర్ణయించుకొనినారు. సదరు వ్యక్తులు సదరు భూములపై సంపూర్ణ హక్కు అధికారం కల్గి ఉన్నారని, వారి యొక్క పేర్లు రెవిన్యూ రికార్డ్‌లో నమోదు చేయబడి పట్టాదారు పాసుబుక్ మరియు ల్యాండ్ టైటిల్ డీడ్ పాసుబుక్స్ పొంది, వాళ్ళ స్వాధీనానుభవములో యున్నవి అని చెప్పుచున్నారు మరియు సదరు వ్యక్తులు ఈ క్రింది "ఏ, బి, సి & డి" షెడ్యూల్ దాఖలా ఆస్తులపై ఎటువంటి పరాధీనములు, ఆదుమానములు, అగ్రిమెంట్లు, అప్పులు, క్లెయిమ్స్, లీజులు, కోర్టు వ్యవహారములు లేవని చెప్పుచున్నారు. కావున ఈ క్రింది "ఏ, బి, సి & డి" షెడ్యూల్ దాఖలా ఆస్తులపై ఎవ్వరికైనను ఎటువంటి ఆక్షేపణలు ఉన్న యెడల ఈ పత్రికా ప్రకటన వెలువడిన తేదీ నుండి 10 రోజుల లోపల ఈ క్రింది అడ్రస్సుకు లిఖితపూర్వకముగా సరియగు ఆధారములతో తెలుపుకోవలసినది. తదుపరి వచ్చు ఆక్షేపణలు నా క్లయింట్‌పై బద్ధగించవు.

**ఆస్తి షెడ్యూలు**

SPSR నెల్లూరు జిల్లా - నెల్లూరు రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్-ముత్తుకూరు సబ్ రిజిస్ట్రేషన్-మాగాణి భూమి- ముత్తుకూరు మండలం- ఈపూరు బిట్-1ఏ గ్రామం,

1. దువ్వూరు రంగారెడ్డి గారికి సంబంధించిన "ఏ" షెడ్యూల్: సర్వే నెంబర్-842, విస్తీర్ణం య.1-11ట్లు.
2. దువ్వూరు జయమ్మ గారికి సంబంధించిన "బి" షెడ్యూల్: సర్వే నెంబర్-842, విస్తీర్ణం -య.0.70ట్లు, సర్వే నెంబర్-680 విస్తీర్ణం -య.0-18ట్లు మొత్తం విస్తీర్ణం య.0-88ట్లు.
3. ఈపూరు పద్మనాభరెడ్డి గారికి సంబంధించిన "సి" షెడ్యూలు: పట్టా నెంబర్-146, సర్వే నెంబరు-935, విస్తీర్ణం య.0.33ట్లు, య.0.32ట్లు, య.0.45ట్లు & య.0.50ట్లు. మొత్తం విస్తీర్ణం య.1-60ట్లు.
4. ఈపూరు భవిష్ గారికి సంబంధించిన "డి" షెడ్యూల్: ఖాతా నెంబర్.308, L.P. నెంబర్.142, సర్వే నెంబర్లు 935 & 942, విస్తీర్ణం య.2.58ట్లు.

**N.Sreenivasulu Reddy,** B.Sc., B.L.,
**Advocate,** D.No.27-4-1026, Flat Nos.G-15&G-16, Pavani Pinnacle Apartment, 3rd Street, Jagadeesh Nagar, Children's Park Nellore City-524002. Contact Nos: 98854 48010, 63035 89717

## కుటుంబ కలహాలతో వివాహిత ఆత్మహత్య



మృతదేహాన్ని పరిశీలిస్తున్న నవాబుపేట సీఐ అన్వర్‌బాషా

నెల్లూరు (క్రైమ్): దంపతుల నడుమ కలహాల నేపథ్యంలో ఓ వివాహిత ఆత్మహత్యకు పాల్పడిన ఘటన కిసాన్‌నగర్‌లో శనివారం జరిగింది. పోలీసుల సమాచారం మేరకు.. కిసాన్‌నగర్‌కు చెందిన వెంకటరమణ, కృష్ణవేణి (35) దంపతులు. వీరికి ఇద్దరు కుమారులు ఉన్నారు. వెంకటరమణ కార్పెంటర్‌గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఆర్థిక ఇబ్బందుల నేపథ్యంలో దంపతుల నడుమ మనస్పర్థలు చోటు చేసుకున్నాయి. శనివారం ఇద్దరికి గొడవ జరిగింది. వెంకటరమణ ఇంట్లో నుంచి బయటకు వెళ్లారు. ఈ క్రమంలో మనస్తాపానికి గురైన కృష్ణవేణి ఫ్యాన్ హుక్కుకు చీరతో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. కొద్దిసేపటి తర్వాత ఇంటికి వచ్చిన భర్త తలుపు తీసే ప్రయత్నం చేయగా రాలేదు. దీంతో స్థానికుల సాయంతో తలుపు పగుల గొట్టి చూడగా భార్య ఉరేసుకుని ఉండడంతో ఆమెను కిందకు దించి చికిత్స నిమిత్తం నగరంలోని రామచంద్రారెడ్డి హాస్పిటల్‌కు తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. వెంకటరమణ ఈ విషయాన్ని తోటపల్లి గూడూరులో ఉంటున్న అత్త (మృతురాలి తల్లి) నరసమ్మ, కుటుంబ సభ్యులకు తెలిపారు. వారు హాస్పిటల్‌కు చేరుకుని కృష్ణవేణి మృతదేహాన్ని చూసి కన్నీరుమున్నీరయ్యారు. నరసమ్మ నవాబుపేట పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఇన్‌స్పెక్టర్ అన్వర్‌బాషా ఆస్పత్రికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. కేసు నమోదు చేసి మృతదేహాన్ని జీజీహెచ్ మార్చురీకి తరలించారు.

## కెనరా బ్యాంక్ Canara Bank

స్పెషలైజ్డ్ ఎ.ఆర్.ఎమ్. బ్రాంచ్
కెబిసి ఆర్కేడ్, 3వ అంతస్తు, 13-1 ఆర్‌సి రోడ్డు, వాణి నగర్, అలిపిరి, తిరుపతి-517501. ✆ 7901626759

### స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.

సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన కెనరా బ్యాంక్ వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీతలు/హామీదారులు చెల్లించవలసిన బకాయి మొత్తంను రాబట్టుకొనుటకు కెనరా బ్యాంక్ అధీకృత అధికారిచే నిర్మాణాత్మక/భౌతికంగా స్వాధీనం చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన/ఛార్జి చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను తేది 28.04.2025 న "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన విక్రయించబడునని యావన్మంది ప్రజానీకానికి మరియు ముఖ్యంగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలు మరియు హామీదారులకు ఇందుమూలంగా తెలియజేయడమైనది.

**ఇ-వేలం తేది: 28.04.2025, ఉ॥ 10.30 గం.ల నుండి ఉ॥ 11.30 గం.ల వరకు**
(అమ్మకం ముగిసేవరకు ప్రతి 5 నిముషముల వ్యవధిలో అపరిమిత పొడిగింపుతో)

రిజర్వు ధరలో 10% ధరావత్తు సొమ్మును M/s. పీఎస్‌బి అలియన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (baanknet.com) పోర్టల్ యొక్క ఇ-వ్యాలెట్‌లో నేరుగా గాని లేదా ఆ పోర్టల్‌లో చలానా జెనరేట్ చేసుకొని చలాన్‌లోని ఖాతా వివరములుకు ధరావత్తును RTGS/NEFT ద్వారా తేది: 25.04.2025, సా॥ 4.00 గం.ల లోపుగా పొందుపరిచి జమచేయాలి.

ఋణగ్రహీతలు/పార్ట్‌నర్లు/హామీదారులు: (1). మెస్సర్స్ మారుతి మోడ్రన్ రైస్ ఇండస్ట్రీ, సర్వే నెం. 35, మద్దూరుపాడు గ్రామం, కావలి మండలం, ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా-524201. (2). పులి రజని (పార్ట్‌నర్), భర్త: పులి చక్రపాణి, 1-47, మద్దూరుపాడు, కావలి మండలం, ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా-524201, (3). పులి మూర్తమ్మ (పార్ట్‌నర్), భర్త: పులి సుబ్బారాయుడు, 1-47, మద్దూరుపాడు గ్రామం, కావలి మండలం, ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా-524201. (4). పులి చక్రపాణి (పార్ట్‌నర్), తండ్రి: పులి సుబ్బారాయుడు, 1-47, మద్దూరుపాడు గ్రామం, కావలి మండలం, ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా-524201. (5). పులి సుబ్బారాయుడు, తండ్రి: లేటు పులి బాలయ్య, 1-47, మద్దూరుపాడు గ్రామం, కావలి మండలం, ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా-524201.

బకాయి మొత్తం రూ.13,15,33,281.27/- తేది 31.03.2025 నాటికి + తేది 01.04.2025 నుండి వర్తించు తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.

**ఆస్తి వివరములు :**

| | | |
|---|---|---|
| 1 | ఏ). కావలి, మద్దూరుపాడు, పట్టా నెం.11, సర్వే నెం.35 లో మొత్తం ఆస్తి విస్తీర్ణం ఎ.1.00 సెంట్లు భూమి. అందులోని 140 అంకణములలో రైస్ మిల్-I, 75 అంకణములలో రైస్ మిల్ II, 15 అంకణములలో ఆఫీస్ బిల్డింగ్, 45 అంకణములలో వర్కర్స్ క్వార్టర్స్, 25 అంకణములలో గోడౌన్ మరియు 50 అంకణములలో జింక్ షీట్ షెడ్డు. హద్దులు: ఉత్తరం: రోడ్డు, దక్షిణం: సీజేఎస్ఎఫ్ యొక్క భూమి, తూర్పు: పి వెంకటేశ్వర్లు యొక్క భూమి, పడమర: సిహెచ్ సుబ్బారాయుడు యొక్క భూమి. బి). కావలి మండలం, మద్దూరుపాడు, సర్వే నెం. 34-8, ప్లాట్ నెం.110 లోని 31 ½ అంకణములు లేదా 254 చ॥గ॥ స్థలం. హద్దులు: ఉత్తరం: రోడ్డు, దక్షిణం: శ్రీ మారుతి మోడరన్ రైస్ ఇండస్ట్రీ భూమి, తూర్పు: శ్రీ మారుతి మోడ్రన్ రైస్ ఇండస్ట్రీ భూమి, పడమర: శ్రీ సిహెచ్ సుబ్బారాయుడు భూమి. సి). కావలి మండలం, మద్దూరుపాడు గ్రామం, సర్వే నెం. 35 నందు ఎ. 1-90 1/2 సెంట్లలో వేసిన లేఅవుటు ప్లాట్లలోని, ప్లాట్ నెం.168 లో 31 అంకణములు లేదా 248 చ॥గ॥ మరియు ప్లాట్ నెం.173 లో 30 అంకణములు లేదా 240 చ॥గ॥. హద్దులు: ఐటమ్ నెం.1 - ప్లాట్ నెం.168: ఉత్తరం: రోడ్డు, దక్షిణం: శ్రీ మారుతి మోడ్రన్ రైస్ ఇండస్ట్రీ యొక్క భూమి, తూర్పు: శ్రీ మారుతి మోడ్రన్ రైస్ ఇండస్ట్రీ యొక్క భూమి, పడమర: శ్రీ మారుతి మోడ్రన్ రైస్ ఇండస్ట్రీ యొక్క భూమి, ఐటమ్ నెం.2 - ప్లాట్ నెం.173: ఉత్తరం: రోడ్డు, దక్షిణం: శ్రీ మారుతి మోడ్రన్ రైస్ ఇండస్ట్రీ యొక్క భూమి, తూర్పు: శ్రీ మారుతి మోడ్రన్ రైస్ ఇండస్ట్రీ యొక్క భూమి, పడమర: శ్రీ మారుతి మోడ్రన్ రైస్ ఇండస్ట్రీ యొక్క భూమి. డి). కావలి మండలం, మద్దూరుపాడు గ్రామం, సర్వే నెం. 35 లోని ఎ. 0.77 1/2 సెంట్లు మరియు సర్వే నెం.34-8 లోని ఎ. 0.07 1/2 సెంట్లు లేదా 45 అంకణములు. హద్దులు: ఐటమ్ నెం.1 - ఎ. 0.77 1/2 సెంట్లు: ఉత్తరం: రోడ్డు, దక్షిణం: CJSF యొక్క భూమి, తూర్పు: గున్నయ్య మరియు పి. సువర్ణ లక్ష్మి & ఇతరులు యొక్క భూమి, పడమర: శ్రీ మారుతి మోడ్రన్ రైస్ ఇండస్ట్రీ యొక్క భూమి. ఐటమ్ నెం.2 - ఎ. 0.07 1/2 సెంట్లు: ఉత్తరం: రోడ్డు, దక్షిణం: CJSF యొక్క భూమి, తూర్పు: పి. గున్నయ్య మరియు ఇతరుల భూమి, పడమర: శ్రీ మారుతి మోడ్రన్ రైస్ ఇండస్ట్రీ భూమి. ఈ ఆస్తి M/s శ్రీ మారుతి మోడ్రన్ రైస్ ఇండస్ట్రీ పేరున గలదు. ప్లింత్ ఏరియా: ఏసిసి రూఫ్ మిల్ హాల్-1: 9878.60 చ॥అ॥, ఏసిసి రూఫ్ మిల్ హాల్-2: 5537.70 చ॥అ॥, RCC రూఫ్డ్ ఆఫీస్ రూమ్ - 775.70 చ॥అ॥, వర్కర్స్ రూమ్ - 675.50 చ॥అ॥, ఓపెన్ హస్క్ రూమ్- 1560.90 చ॥అ॥. | |
| | రిజర్వు ధర: రూ. 2,27,34,000/- | ధరావత్తు సొమ్ము: రూ. 22,74,000/- |
| 2 | కావలి మండలం, మద్దూరుపాడు గ్రామం, కొండాయపాలెం ప్రాంతం, ట్రంక్ రోడ్డు పడమరవైపు, సర్వే నెం. 217, 218 నందు పులి మూర్తమ్మ పేరున గల 70.25 అంకణములు (రోడ్డు విస్తరణ కోసం 7.50 అంకణములు పోగా - రోడ్డు వెడల్పు తరువాత నికర విస్తీర్ణం 62.75 అంకణములు) మరియు అందులోని గ్రౌండ్ ఫ్లోర్‌లో ఆరు షాపులు గల ఆర్‌సిసి కాంప్లెక్స్ వాస్తవిక నిర్మాణపు విస్తీర్ణం 101.18 చ॥మీ॥, అసెస్‌మెంట్ నెం. 481. హద్దులు: ఉత్తరం: హనుమాన్ గుడి, దక్షిణం: కొండబాబు బిల్డింగ్, తూర్పు: రోడ్డు, పడమర: మట్టా వెంకట శివ సుబ్రహ్మణ్యం ఖాళీ స్థలం. షాపుల మొత్తం ప్లింత్ ఏరియా 1089.20 చ॥అ॥. | |
| | రిజర్వు ధర: రూ. 40,06,000/- | ధరావత్తు సొమ్ము: రూ. 5,00,000/- |
| 3 | తనఖాపెట్టిన రైస్ మిల్లులోని ప్లాంట్ & మెషినరీ యావత్తు. ఈ మెషినరీల లిస్ట్‌ను అభ్యర్థనపై ఇవ్వబడును. | |
| | రిజర్వు ధర: రూ. 37,00,000/- | ధరావత్తు సొమ్ము: రూ. 3,70,000/- |

గమనిక: క్రమ సంఖ్య 3 ఆస్తి అయిన ప్లాంట్ & మెషినరీ క్రమ సంఖ్య 1 ఆస్తిలో పొందుపరచబడినది. కావున, క్రమ సంఖ్య 1 ఆస్తి అమ్మకం అనేది క్రమ సంఖ్య 3 ఆస్తికి విజయవంతమైన బిడ్ వేసిన వారికి లోబడి మాత్రమే అమ్మకం జరుగుతుంది.

గమనిక: బ్యాంకుకు తెలిసిన/తెలియని బకాయిలు/ట్యాక్సులు ఏవైనా ఉన్నచో వేలం కొనుగోలుదారు మాత్రమే వాటిని భరించవలసి ఉంటుంది మరియు చివరి మొత్తం బిడ్డు సొమ్ముకు అది అదనం.

అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ www.canarabank.com లో ఏర్పాటు చేసిన "ఇ-వేలం" లింక్‌ను రిఫర్ చేయండి లేదా కెనరా బ్యాంక్, తిరుపతి స్పెషలైజ్డ్ ఎ.ఆర్.ఎమ్ బ్రాంచ్, అధీకృత అధికారి గారిని ఆఫీసు పనివేళలలో సంప్రదించగలరు. ఫోన్: 7901626759, 9901574353.

ఇ-వేలం విధానం కొరకు సర్వీసు ప్రొవైడర్‌ను సంప్రదించండి: మెస్సర్స్ పీఎస్‌బి అలయన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (BAANKNET), వెబ్‌పోర్టల్ https://www.baanknet.com/ ఫోన్ నెం: 7046612345 / 6354910172 / 8291220220 / 9892219848 / 8160205051. ఇ-మెయిల్: support.BAANKNET@psballiance.com

తేది: 09.04.2025, ప్రదేశం: తిరుపతి — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

## తప్పుడు కేసులతో ఎవరినీ వేధించడం లేదు

- మంత్రి ఆనం రామనారాయణరెడ్డి



మాట్లాడుతున్న ఆనం రామనారాయణరెడ్డి

నెల్లూరు సిటీ: కూటమి ప్రభుత్వానికి తప్పుడు కేసులు పెట్టి ఎవరినీ వేధించాల్సిన అవసరం లేదని రాష్ట్ర దేవదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు. నగరంలోని ఆయన నివాసంలో శనివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కూటమి ప్రభుత్వానికి సంపూర్ణ మెజార్టీతో ప్రజలు అధికారం ఇచ్చారన్నారు. గడిచిన ఐదేళ్లు నాస్తికులు రాష్ట్రాన్ని పరిపాలించారని, వారి కారణంగా ఆలయ వ్యవస్థ భ్రష్టుపట్టిందన్నారు. దేవుడు ముందు ఎవరూ తప్పించుకోలేరన్నారు.

## 16 లోపు అభ్యంతరాలు తెలపాలి

నెల్లూరు (టౌన్): జోన్-3 పరిధిలోని ఉమ్మడి నెల్లూరు, ప్రకాశం, గుంటూరు జిల్లాల్లోని స్కూల్ అసిస్టెంట్ (ప్రభుత్వ), నుంచి గ్రేడ్-2 ప్రధానోపాధ్యాయ పోస్టులకు తాత్కాలిక సీనియార్టీ జాబితాను జిల్లా విద్యాశాఖ వెబ్‌సైట్‌లో ఉంచినట్లు డీఈఓ బాలాజీరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆ జాబితాపై అభ్యంతరాలు ఉంటే తగిన ఆధారాలతో ఈ నెల 16వ తేదీలోపు జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో సమర్పించాలన్నారు.

## బీసీ హాస్టల్ విద్యార్థులు 83 శాతం ఉత్తీర్ణత

నెల్లూరు (స్టోన్‌హౌస్‌పేట): జిల్లా బీసీ సంక్షేమ హాస్టళ్లలో ఇంటర్ చదువుతున్న విద్యార్థులు 83.21 శాతం ఉత్తీర్ణత సాధించారని జిల్లా బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ పి. వెంకటలక్ష్మమ్మ శనివారం తెలిపారు. ప్రభుత్వ బీసీ హాస్టళ్లలో ఇంటర్మీడియట్ సెకండియర్ విద్యార్థులు 250 మంది పరీక్షలకు హాజరు కాగా 233 మంది ఉత్తీర్ణులై 83.21 ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్ పరీక్షకు 358 మంది హాజరు కాగా 195 మంది ఉత్తీర్ణులై 54.47 శాతం ఉత్తీర్ణత సాధించారని తెలిపారు.

**అత్యుత్తమ మార్కులు**

ఇంటర్మీడియట్ సెకండియర్ ఫలితాల్లో బీసీ హాస్టల్స్‌లో వింజమూరు హాస్టల్ విద్యార్థి జి.వెంకటసుశాంక్ 962 మార్కులు సాధించి ప్రథమ స్థానం సాధించారన్నారు. ఫస్టియర్ ఫలితాల్లో కావలి బీసీ హాస్టల్‌కు చెందిన పి.సుస్మిత 468 మార్కులు సాధించి జిల్లా బీసీ హాస్టళ్ల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఆమె అభినందించారు.

# సండే క్లాసిఫైడ్స్ — సాక్షి

**CHANGE OF NAME**
I, THATIPARTHI UDAY SHANKAR (Old Name) (mentioned in my passport No.J7191842) Residing at Flat No. 301, Sri Nirmala Residency, Near Krishnamandiram, Children's Park Road, Nellore, SPSR Nellore Dt, AP. Here by declare that I have changed my name as TATIPARTHI UDAY SHANKAR (New Name) S/o. TATIPARTHI MOHAN REDDY. I further declare that both names are one and the same person.

**CHANGE OF NAME**
I, THATIPARTHI MOHAN REDDY (Old Name) (mentioned in my Passport No.J5064670) Residing at Flat No. 301, Sri Nirmala Residency, Near Krishnamandiram, Children's Park Road, Nellore, SPSR Nellore Dt, AP. Here by declare that I have changed my name as TATIPARTHI MOHAN REDDY (New Name) S/o. TATIPARTHI RAMANA REDDY. I further declare that both names are one and the same person.

**CHANGE OF NAME**
I, THATIPARTHI USHA (Old Name) (mentioned in my son Passport No. J7191842) Residing at Flat No. 301, Sri Nirmala Residency, Near Krishnamandiram, Children's Park Road, Nellore, SPSR Nellore Dt, AP. Here by declare that I have changed my name as TATIPARTHI USHA (New Name) W/o. TATIPARTHI MOHAN REDDY. I further declare that both names are one and the same person.

**CHANGE OF NAME**
I, THATIPARTHI MOHAN REDDY (Old Name) (mentioned in my son Passport No.J7191842) Residing at Flat No. 301, Sri Nirmala Residency, Near Krishnamandiram, Children's Park Road, Nellore, SPSR Nellore Dt, AP. Here by declare that I have changed my name as TATIPARTHI MOHAN REDDY (New Name) S/o. TATIPARTHI RAMANA REDDY. I further declare that both names are one and the same person.

**CHANGE OF NAME**
I, THATIPARTHI USHA (Old Name) (mentioned in my Passport No. J5064666) Residing at Flat No. 301, Sri Nirmala Residency, Near Krishnamandiram, Children's Park Road, Nellore, SPSR Nellore Dt, AP. Here by declare that I have changed my name as TATIPARTHI USHA (New Name) W/o.TATIPARTHI MOHAN REDDY. I further declare that both names are one and the same person.

**CHANGE OF NAME**
I, THATIPARTHI USHA (Old Name) (mentioned in my Husband Passport No. J5064670), Residing at Flat No. 301, Sri Nirmala Residency, Near Krishnamandiram, Children's Park Road, Nellore, SPSR Nellore Dt, AP. Here by declare that I have changed my name as TATIPARTHI USHA (New Name) W/o.TATIPARTHI MOHAN REDDY. I further declare that both names are one and the same person.

**CHANGE OF NAME**
I, THATIPARTHI MOHAN REDDY (Old Name) (mentioned in my wife Passport No.J5064666) Residing at Flat No. 301, Sri Nirmala Residency, Near Krishnamandiram, Children's Park Road, Nellore, SPSR Nellore Dt, AP. Here by declare that I have changed my name as TATIPARTHI MOHAN REDDY (New Name) S/o.TATIPARTHI RAMANA REDDY. I further declare that both names are one and the same person.

**TO-LET**
సింహపురి (మెడికవర్) హాస్పిటల్ జంక్షన్‌కు దగ్గరగా గోడౌన్, క్యాటరింగ్, చిన్న పరిశ్రమలకు అనువైన 22 అంకణముల షెడ్, కరెంటు, వాటర్ సౌకర్యంతో బాడుగకు కలదు.
**94409 94795**

### EDUCATION

■ప్రముఖ University & Colleges లో Management Seats కోసం AP / Tamilnadu / Telangana / Karnataka రాష్ట్రాలలో MBBS / BDS / BE / B.Tech /MBA/MCA/Nursing సీట్లు వివరాలు కోసం సంప్రదించండి: 94926 34356, 88973 78381. [N-1260169]

### DIRECT FINAL YEAR

■ Direct Final Year: 10th/Inter, BA, B.Com, B.Sc., BBA, BCA, BLIS, MA, M.Com, MSC, MCA, MBA, MLIS Dip, B.Tech, M.Tech, M.Phil, Ph.D., BNYS, BPT. Cell: 9030030125 [T-3648]

### REAL ESTATE

■మూలాపేట ఇరుగాళమ్మగుడి నుండి 5కి.మీ దగ్గరలో నెల్లూరు కార్పొరేషన్లో బ్యాంకు లోను తో నుడా అప్రూవల్ ప్లాట్స్ అం॥ 65వేల నుండి& ఇళ్ళు 45లక్షల నుండి అమ్మబడును. 90000 75785. [NA-11279]

■ప్లాట్లు కొనబడును.నెల్లూరులోని ముత్తుకూరు రోడ్, కనుపర్తిపాడు, బుజబుజనెల్లూరు, మైపాడురోడ్ ఏరియాలలో ప్లాట్లు కొనబడును. సంప్ర: 93464 48054, 79812 46665. [N-1268027]

■నెల్లూరు కార్పొరేషన్ పరిధిలో వెంటనే ఇల్లు కట్టుకొనుటకు అనువైన ప్లాట్లు, అపార్టుమెంట్ లోని ఫ్లాట్స్ అమ్ముటకు, కొనుటకు సంప్రదించండి. 73863 85338. [NA-24136]

### FLAT FOR SALE

■నెల్లూరు, బి.వి.నగర్, సంఘమిత్ర స్కూలు ఎదురుగా, NUDA మరియు RERA నిబంధనలతో నిర్మింపబడిన Sanghamitra Homes Apartment నందు 2BHK Flats అమ్మబడును. Ready to Occupy. సెల్ : 99593 90066, 92472 56585. [NA-24094]

■నెల్లూరు, బి.వి.నగర్‌లో ఆధునిక వసతులతో, NMC & RERA నిబంధనలతో నిర్మింపబడిన "DRK Jewel Rocks" అపార్టుమెంట్ నందు 3BHK / 2BHK Flats అమ్మబడును. Ready to Occupy. సెల్ : 90300 44271, 98660 17066. [NA-24095]

### HOUSE FOR SALE

■నెల్లూరు టౌన్ రంగనాయకులపేట ఉమ్మడిశెట్టి వారి వీధిలో 27 అం॥ ఖాళీ స్థలంలో 35అం॥ కట్టుబడిగల ఇల్లు అమ్మబడును. సంప్రదించండి. 94929 80299, 96037 08640. [NA-2820]

■ట్రంకురోడ్డు చందన బ్రదర్స్ ఎదురుగా RSబ్రదర్స్ ప్రక్కన ఒక్క ఫ్లోర్‌లో 150sft గల 3అంతస్తుల బిల్డింగ్ అమ్మబడును. వివరములకు సంప్రదించండి : 99123 95760. [NA-24135]

### LEASE

■Now Lease Prime Space in From Easy Accessibility Convience in Nellore. 1000 Sq.Feet 1st Floor. Opp.Babu Ice Cream. Best For Consulting,Training,Service Centres, Electronic, Apparel, Super Market and Pharmacy Store's.Call :9849263031. [NA-11277]

### LEASE / SALE

■నెల్లూరు, పొగతోట నందు అన్ని వసతులు గల 120 అంకణములు, బిల్డింగ్ అమ్మకమునకు/లీజుకు కలదు. ఆసక్తి కలవారు సంప్రదించండి: 97011 13335, 70934 85547. [NA-6863]

### PLOT FOR SALE

■Nellore Mini Bypass Road, SRIHARI NAGAR WEST FACING 36 ANKANAMS PLOT FOR SALE CONTACT : 83096 60689. [NA-3936]

■70 Ankanas 586 Sq.yds. Survey No. 424 & 425 Nellore Bank Colony. Only Serious Buyer's Call (M) Venkat : 9966924726 [HA-2134]

■నరుకూరు సెంటర్ సమీపంలో SBI దగ్గరలో DTCP & NUDA Approved ప్లాటు అంకణం 65 నుండి 80వేలు. సంప్రదించండి సెల్ : 6281411178, 9121452347. [NA-11281]

■కోవూరు శాంతి నగర్ నందు మేజిస్ట్రీ ఎన్‌క్లేవ్ న్యూ అపార్ట్‌మెంట్ 3 Bed Room ఫ్లాట్ 1565sq అమ్మకం కలదు 9573475039. [SCA25002665]

■ధనలక్ష్మీపురం దగ్గర కాకుపల్లి బిట్-1, Jasmine Gardens layout నందు 35 అంకణాల పడమర పేసింగ్ ఖాళీ స్థలము (ప్లాట్ నెం 155) అమ్మబడును. సెల్ : 9966340460 [SCA-25002711]

### RE-WANTED

■నేషనల్ హైవే పొలాలు కావలెను. నాయుడుపేట నుంచి చెన్నై దాకా, నెల్లూరు నుంచి ఒంగోలు దాకా నేషనల్ హైవే ఫేసింగ్ పొలాలు (Lands) అమ్మదలచిన వారు సంప్ర : 93471 13459. [NA-11263]

### TO-LET

■నెల్లూరు RTC బస్టాండు దగ్గరలో శాంతినగర్ మెయిన్ రోడ్డులో 4బెడ్‌రూమ్స్ గల ఇండిపెండెంట్ డ్యూప్లెక్స్ ఇల్లు కారు పార్కింగ్‌తో అద్దెకు ఇవ్వబడును. 70130 99818. [NA-24139]

■ నెల్లూరు విజయమహల్ గేట్ దగ్గర శ్రీనివాస అగ్రహారంలో దీప్తి టవర్స్ అపార్ట్‌మెంట్ గ్రౌండ్ ఫ్లోర్‌లో 2 బెడ్‌రూం హౌస్ అద్దెకు కలదు. 9963014114 [G-9764]

■వాస్తు అన్ని సౌకర్యాలతో 2BHK Independent House 1st Floor అద్దెకి ఇవ్వబడును. Preferred by Vegetarians, Moresuper market Back Side,Vedayapalem, Nellore. Cell : 99303 03146, 94403 61643. [NA-24130]

### SERVICES

■బుజ్జీస్ బ్యూటీపార్లర్, Opp. సండేమార్కెట్ పొగతోట, నూతన విధానాలతో స్పెషల్ ట్రీట్‌మెంట్ కలదు. బ్రైడల్ మేకప్, హెయిర్ స్టైల్ మా ప్రత్యేకత. సంప్రదించండి: 2347011. [NA-5505]

### WANTED

■Manipal Cigna Health Insurance Team Leaders advisors Telecaller Freelancer best incentives. Contact: 8309445577, 08613596828. [N-1270469]

■Wanted Software Faculty for Tally, IOT, AI Multimedia at Nellore. Contact: 62812 59285. [NA-6882]

■Wanted Teachers Next Academic Year to Work in Reputed Schools in Nellore to Teach UKG, 1st,2nd, Monther Teachers, 3rd to 6th & 7th to 10th Classes All Subjects. English Fluency is Must. Salary Negotible. Contact: 94402 66743. [NA-2822]

■Wanted Female Counsellors for Educational Sector. Sal: 13,000 to 20,000. Incentives Monthly earn up to 5K to 15K. Qlf:Any Degree. Loc: NLR. 81850 89987. [NAs-6883]

■Wanted teachers 1-10th English, Hindi, Maths, Science, Social, biology, Computers English Fluency a Must SadhanaSchool.8143000001,9704976609. [NA-11280]

■ Wanted Sales Executives for Kia Car Showroom in Nellore, Qual: Any Degree, Contact: 93929 01261, Mail Id: hr@hoshikia.com [T-51]

■Job vacancies (MNC Company). Qualification -10th, inter, degree,p.g. Gender-only Females, Only office work, interview dates-12-04-2025,13-04-2025, 14-04-2025.Cell:7993558449,8978033150. [NA-3937]

■Wanted Lady Computer Operator Qlf: BCA / B.Tech / MCA / M.Tech / M.Sc. Contact : Dr.Andal's Lakshmi Fertility Centre, Pogathota, Near S2 Cinema theatre, Nellore. Contact: 99088 54316, 0861-2328914. [NA-2823]

■ Wanted: Telecallers and Marketing Executives for reputed Overseas Educational Consultancy in Nellore. Experience preferred. Age Between 20 yrs to 40 yrs Contact ✆ 7207770917 [B-4629]

■ Required Collection Experienced Field Team Leaders & Collection Executives for Nellore, Kavali, Gudur, Venkatagiri, Balayapalli, Sullurpet. Fixed Salary + Incentive + Travelling Allowance. Contact ✆ 81218 04781 [B-018]

■Computer Operators - Any Degree with good computer skills Girls Warden and Boys Warden - Intermediate Qualification Food and accommodation will be provided. Interview and Job Location: Bogole,Nellore, Andhra Pradesh Interview date : 13/04/ 2025 Time : 9:30 A.m to 3:30 P.m Contact:9160030660,9030092349 [NA-3045]

■Domain Trainers - Bsc Electronics/ Diploma in Electronics English Trainers - Any Degree with good computer skills MS-Office Trainer - Any Degree with good computer skills. Food and accommodation will be provided Interview and Job Location: Bogole,Nellore, Andhra Pradesh Interview date : 13/04/2025 Time : 9:30 A.m to 3:30 P.m Contact : 9160030660, 9030092349. [NA-3043]

■ కావలెను. కేర్ టేకర్స్ నర్సులు, విజయవాడలో పేషెంట్ల ఇళ్ళ వద్దనే వుండి చూసుకొనుటకు అత్యధిక జీతం+ వ+భో. ఆంధ్ర హోమ్‌కేర్స్ VJA ✆ 91608 35559, 93473 80332 [B-001]

■ మీ ఇంటివద్దనే వుంటూ Universal కంపెనీకి వర్క్ చేయుటకు స్త్రీ/పు కావలెను. జీతం: 25-30వేలు వరకు సంపాదించుకోండి. అడ్రస్ వాట్సాప్ చేయండి. సెల్: 95504 67459. [SCA 25002682]

■Max life ఇన్సూరెన్స్ కంపెనీ నందు పనిచేయుటకు యువతి యువకులు గృహిణులురిటైర్డ్ ఉద్యోగులు కావలెను Age:25y పైన. 9703481287. [SCA25002689]

■మా కంపెనీ వాటర్ బాటిల్, గోలి సోడా సేల్స్ చేయుటకు సేల్స్ మెన్స్ డ్రైవర్లు ఆటో డ్రైవర్లు,మిషన్ ఆపరేటర్స్ కావలెను. 79819 80975. [SCA25002688]

■డాక్యుమెంట్ రైటర్ ఆఫీసులో తెలుగు టైపింగ్ చేయుటకు లేడీ (Female) డి.టి.పి.ఆపరేటర్స్ కావలెను. వివరములకు సంప్రదించండి: 94922 18808, 77803 33090. [NA-5508]

■నెల్లూరు, కొండాయపాళెం గేట్ దగ్గరలోని జిరాక్స్ షాప్ నందు పని చేయుటకు అనుభవం గల కంప్యూటర్ ఆపరేటర్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం. సెల్ : 9160711786. [NA-6884]

■రెడిమెడ్స్ షాపు నందు పని చేయుటకు బాయ్స్ హెల్పర్స్, అనుభవం ఉన్న సేల్స్‌గర్ల్స్, సేల్స్ మెన్స్, మార్కెటింగ్ చేయుటకు జెంట్స్ కావలెను. 93986 44232, 93926 95940. [NA-24091]

■AS Quality Product నందు టెలికాలర్స్, ప్యాకింగ్ వర్కర్స్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, డెలివరీ బాయ్స్ కావలెను. సాయిబాబా గుడి ప్రక్కన బుజబుజ నెల్లూరు. 85006 81366. [NA-24134]

■ప్రముఖ కంపెనీ నందు పని చేయుటకు ఫీల్డ్ ఇంఛార్జ్,టెలికాలర్స్,మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్, టీం లీడర్స్, స్త్రీ / పు కావలెను. సాయిబాబా గుడి ప్రక్కన బుజబుజనెల్లూరు. 83097 17139. [NA-24133]

■నెల్లూరు మాగుంట లేఅవుట్, క్లాసిక్ మార్కెటింగ్ టైల్స్ శానిటరీ వేర్ షోరూంలో వర్క్ చేయుటకు యువతి / యువకులు&డెలివరీబాయ్స్‌కావలెను. Qlf:ఇంటర్,డిగ్రీ.8807616861,9491271139. [NA-24131]

■Parle products, Tata & Center Fresh డిస్ట్రిబ్యూటర్ వద్ద పని చేయుటకు ప్యాకర్స్ మరియు హెల్పర్స్ కావలెను. వివరములకు సంప్రదించండి:9912168186,9848786576. [NA-11283]

■లేడీ రిసెప్షనిస్ట్ : నెల్లూరు విజయమహల్ గేట్ వద్ద గల మా ఆఫీసు నందు పని చేయుటకు లేడీ రిసెప్షనిస్ట్ (విద్యార్హత : డిగ్రీ / ఇంటర్) మరియు హెల్పర్ కావలెను. సంప్ర: 86865 55155. [NA-008]

■KTM బైక్ షోరూం కావలి నందు పని చేయుటకు అనుభవము కలిగిన బైక్ మెకానిక్స్ మరియు టెక్నీషియన్స్ కావలెను. జీతం: 14000. సంప్ర: 8333833567. [NA-825]

■ విజయవాడలో A/C Rental Events కంపెనీకి డ్రైవింగ్ తెలిసిన హెల్పర్స్, A/C టెక్నీషియన్స్ కావలెను. జీ: 20-25000/- భో+వసతి+ఫ్రీ ట్రైనింగ్. ✆ 99660 44671 [B-1270235]

■ నెల్లూరు సిటీలో ప్రముఖ పిజ్జా సంస్థలో పనిచేయడానికి డెలివరీ బాయ్స్ కావలెను, నో బైక్, స్మార్ట్ ఫోన్, పాన్, ఆధార్ & DL మస్ట్, వీక్లీ పేమెంట్స్, Ph: 8686242288, 8688909118 [HA-42]

■ కన్సల్టెన్సీ కాదు VIP ఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి స్త్రీలు/పురుషులు ఆయా, నర్సులు, వంటవారు, RMP & డాక్టర్స్ కావలెను. జీ: 15వేలు-40 వేలు, ఫ్రీరూమ్+భోజనం. Hyd. Ph: 9666253675 [HA-330]

■ హరేకృష్ణ హోంకేర్ విజయవాడలో వృద్ధులను, పేషేంట్లను, చంటి పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/నర్సులు కావలెను. ఫ్రీ వసతి భోజనం జీతం: 18k Ph: 9640648899, 9640528899 [HA-1907]

■ప్రముఖ రియల్ ఎస్టేట్ ఆఫీస్ నందు పని చేయుటకు. లేడీ టెలికాలర్ కావలెను. జీతం : 10000/- మరియు ఇన్సెంటివ్ ఇవ్వబడును. 90590 62788. [SCA25002674]

■ కిసాన్ మిత్రలో NLM స్కీమ్ క్రింద రిలేషన్‌షిప్ మేనేజర్స్, DMలు కావలెను. జీతం: మేనేజర్స్‌కి 25 వేలు, DM లకి 35 వేలు. అర్హత: 10th to డిగ్రీ వరకు. సంప్ర॥ 9392282701, 9000501816, 8341890291. [A-1568]

■ రాజ్ సర్ఫ్ డిటెర్జెంట్ లిక్విడ్ సేల్స్ చేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ నెల్లూరు జిల్లా అర్బన్ ప్రాంతాలలో కావలయును. ఆసక్తి అనుభవం గలవారు క్రింది ఫోన్ నెంబర్లకు సంప్రదించగలరు. ఆకర్షణీకమైన వేతనం, అలవెన్స్ ఇవ్వబడును. ఫోన్ నెంబర్లు 6301461812, 7032430469 [SCA-25002659]

**గమనిక**
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
ప్రతి రోజు క్లాసిఫైడ్స్ సాయంత్రం 3 గంటల వరకు మాత్రమే తీసుకొనబడును. ఆ పైన పంపిన ప్రకటనలు ప్రచురించబడవు.